

మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహదేవపూర్ : పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం

- పార్టీ మ్యానిఫెస్టో ప్రతుల పంపిణీ
- కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- కారు గుర్తుకే ఓటేసి పుట్ట మధును గెలిపించాలని వినతి

మహదేవపూర్, నవంబర్ 28 : మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్, అంబట్‌పల్లి, సూరారం, ఎడపల్లి, కుదురుపల్లి, బ్రాహ్మణపల్లి, బెగ్లూర్, రాపల్లికోట, ఎన్కపల్లి, పెద్దంపేట, ఎల్‌కేశ్వరం గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. కారు గుర్తుకే ఓటేసి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఏఎంసీ చైర్ పర్సన్ మమతా మనోహర్, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, కే గీత, ఓ స్వప్న, సర్పంచ్‌లు పద్మా రవీందర్‌రెడ్డి, మల్లక్క, కిష్టయ్య, లక్ష్మారెడ్డి, చిన్నమల్లయ్య, పీ వెంకటస్వామి, నాయకులు పీ మనోహర్, ఏ ప్రభాకర్, తడకల రమేశ్, ఏ ప్రకాశ్, కే దేవేందర్, మెరుగు లక్ష్మణ్, కే బాపురావు, ఎం శేఖర్, అలీంఖాన్, కే రాకేశ్, కిరణ్, సాజిద్ అలీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పుట్ట మధు గెలుపు కోసం పూజలు

బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ భారీ మెజార్టీతో గెలవాలని పూజలు చేశారు. మహిళా మండల మాజీ అధ్యక్షురాలు అన్నమనేని అరుణ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలోని లక్ష్మీదేవర, హనుమాన్ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధుకు అధిక మెజార్టీ రావాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాముత్తారంలో..

మహాముత్తారం: మండల వ్యాప్తంగా మంగళవారం బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగింది. మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటెయ్యాలి

- మహదేవపూర్ సీఐ కిరణ్
- పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

పలిమెల, నవంబర్ 28 : ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని మహదేవపూర్ సీఐ కిరణ్ ఓటర్లకు సూచించారు. మండల కేంద్రంతో పాటు ముకునూరు, దమ్మూరు, నీలంపల్లి, సర్వాయిపేట గ్రామాల్లో సివిల్, టీఎస్ఎస్పీ, సీఆర్పీఎఫ్ పోలీసు బలగాలతో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇటీవల మండల కేంద్రంలో మవోయిస్టుల పోస్టర్లు వెలియడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆయా గ్రామాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు భయాందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పలిమెల ఎస్సై తమషారెడ్డి, సివిల్, టీఎస్ఎస్పీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు



పుట్ట మధూకర్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ తీస్తున్న యువకులు

## పుట్ట మధూకర్ గెలుపు కోసం బైక్ ర్యాలీ

కాళేశ్వరం, నవంబర్ 28 : బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలవాలని కాళేశ్వరంలో ఉప సర్పంచ్ అరుట్ల పవన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీశారు. గ్రామంలో బస్ స్టేషన్ నుంచి బైక్‌లతో కన్నెపల్లి, ఎస్సీ, ఎస్టీ కాలనీ, మెయిన్ రోడ్డు, మజీద్ పల్లి, ఇప్పలబోర్, పుస్కుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. అనంద్, అడప సంతోష్, మహేందర్, సాయికిరణ్ రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాల పాలవుతాం

- ఆ పార్టీవి అభ్యర్థివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల అభ్యున్నతి
- పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

గణపురం, నవంబర్ 28 : కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలు నమ్మి ఓటేస్తే...5 ఏండ్లు కష్టాల పాలవుతామని భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బియ్యం దొంగ గండ్ర సత్యనారాయణరావు మాయమాటలు, దొంగ ఏడుపులు నమ్మి మోసపోవద్దన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధూకర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గండ్ర జ్యోతి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెల్పూర్ గ్రామ మహిళలు కోలాటం, డప్పుచప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గండ్ర జ్యోతి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నాడనీ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. గండ్ర సత్యనారాయణరావుకు ప్రజల్వెరు భయపడవద్దని, నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీది ప్రజా సంక్షమ పాలన అని బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందారన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రూ. 7 కోట్ల నిధులతో చెల్పూర్ గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, పుట్టిన ఊరు రుణం తీర్చుకున్నాడన్నారు. చెల్పూర్ గ్రామస్తులు తమ ఊరి బిడ్డను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొట్టెముక్కుల కేశవరావు, గండ్ర సుధాకర్ రెడ్డి, బల్గూరి సుధాకర్‌రావు, లక్కం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చెల్పూర్ ఎన్నికల ప్రచారంలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న గండ్ర జ్యోతి

## ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్‌మిశ్రా అన్నారు. మంగళవారం కృష్ణకాలనీలోని అంబేద్కర్ స్టేడియంలో సెక్టార్, పోలింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవీఎం యంత్రాలు, పోలింగ్ సామగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలు, పోలింగ్ సామగ్రిని సరిచూసి అందజేయాలన్నారు. మాక్ పోల్ వివరాలు క్లియర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలి

- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

కాటారం, నవంబర్ 28 : పోలీస్, సీఆర్పీఎఫ్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే సూచించారు. మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సుమారు 200 మంది సీఆర్పీఎఫ్ బలగాలు, ఛత్తీస్‌గఢ్ హోంగార్డులు, సివిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బందితో మంగళవారం ప్రత్యేకంగా మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ఉన్న మంథని నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజున ఎలాంటి అల్లర్లు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు కోమల్‌ప్రీతికౌర్, ధనశ్యామ్‌లక్ష్మి, రవి, కాటారం, మహదేవపూర్ సీఐలు రంజిత్‌రావు, కిరణ్, ఎస్సైలు అభినవ్, రాజ్‌కుమార్, లక్ష్మణ్‌రావు, ప్రసాద్, సురేశ్, భవానిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బుగులోని జాతర

రేగొండ, నవంబర్ 28 : బుగులోని జాతర మంగళవారం భక్తులతో కోలాహలంగా మారింది. మండలంలోని తిరుమలగిరి శివారులోని పాండవుల గుట్టలపై ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజు నుంచి ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. మంగళవారం రెండోరోజూ భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి. గుట్టలు ఎక్కి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో బిళ్లు శ్రీనివాస్, మాజీ చైర్మన్ కడారి జనార్దన్, సర్పంచ్ రాణీ మధుసూదన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కోరాజు రవీందర్, ధర్మకర్తలు పర్యవేక్షిస్తున్నారు. రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబంపై దాడి

మహదేవపూర్, నవంబర్ 28 : మండలంలోని బెగ్లూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబంపై కాంగ్రెస్ నాయకురాలు దాడికి పాల్పడ్డారు. బాధిరాలు జక్కుల కల్యాణి తెలిపిన కథనం ప్రకారం.. సోమవారం రాత్రి గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారానికి వెళ్లామని, అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు చల్ల రాజమణి, భర్త తిరుపతి, ఇద్దరు కుమారులు తిరుపతి సమీప బంధువులు మల్లయ్య, నారాయణతో కలిసి తమ కుటుంబంపై దాడి చేశారని బాధితులు ఆరోపించారు. దాడి ఘటనపై పోలిసులకు ఫిర్యాదు చేసినట్లు కల్యాణి తెలిపారు.

## కొంగాలలో కార్డన్‌సెర్చ్

వాజేడు, నవంబర్ 28 : మండలంలోని కొంగాల గ్రామంలో మంగళవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రామ్ నిర్వహించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. నిబంధనలు ఎవరైన ఉల్లంఘిస్తే సీ విజిల్ యాప్ అప్లికేషన్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

టేకుమట్ల, నవంబర్ 28 : మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన ముంజాల రాములు(55) ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాములు తన 3 ఎకరాల భూమిలో పత్తి, వరి వేశాడు. పొలం వరదకు కొట్టుకుపోగా, పత్తి దిగుబడిరాక మనస్తాపంతో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగాడు. గమనించిన చుట్టు పక్కలవారు చిట్యాల దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మంగళవారం దవాఖానలో మృతి చెందాడు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.